### తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యం : సత్యనారాయణ

**బెజ్జంకి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తొమ్మిదేళ్లలో బెజ్జంకి మండలంలో చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఖవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేటలో పర్యటించి డబుల్ బెడ్‌రూం నిర్వాసితులతో మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం కుల సంఘ భవనాలు, సీసీ రోడ్లు నిర్మించడం కాదని, ప్రజల కనీస అవసరాలను తీర్చకుండా అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం సరికాదని మండిపడ్డారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని తొమ్మిదేళ్ళుగా ఆశ పెడుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్నాయని,ఇప్పటికీ కనీసం పరిశీలించిన పాపాన పోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మాంకాలి ప్రవీణ్,శీలం నర్సయ్య, దోనే వెంకటేశ్వర్ రావు, మెట్టనాగరాజు, గుండ అమరేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, రాజు మహేందర్, వెంకటాచారి, తిరుపతి గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**- అడిషనల్ డీసీపీ మహేందర్**

**సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర డీజీపీ సూచనల మేరకు సీపీ అధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు సీపీఆర్ శిక్షణ నేర్చుకోవడం చాలా అవసరమని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందికి బుధవారం పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్డియాక్ అరెస్టులతో స్పృహ కోల్పోయిన గుండె అరెస్ట్ అయిన సమయంలో ప్రాణాలు కాపాడడంలో సీపీఆర్ ఎంతో కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రమాద ఘటనలనతో ప్రాణాలు కాపాడడంలో సీపీఆర్ ప్రక్రియ చాలా కీలకంగా పని చేస్తుందని, ప్రతి ఒక్కరు అవగాహనపెంచుకోవాలన్నారు. జిల్లాలో వున్న పోలీసు సిబ్బంది అధికారులకు విడతల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.



ఆత్మీయ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలే

### మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

### -బిఆర్ఎస్ నాయకుల భారీ బైక్ ర్యాలీ

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలు పార్టీ కార్యకర్తలే అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని మంజీర గార్డెన్స్‌లో రెండవ విడత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏండ్లలో కానరాని అభివృద్ధి, సంక్షేమ కేవలం 8 ఏండ్లలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపి చూపించాలరని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. దేశ ప్రజల సంక్షేమ కొరకే దేశ రాజకీయాల్లోకి అడుగిడినట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎగ్గి మల్లేశం మాట్లాడుతూ మెదక్ శాసన సభ నుంచి పద్మాదేవేందర్‌రెడ్డి నాలుగో మారు శాసన సభ తలుపులు తట్టడం తధ్యమన్నారు. రైతులపై కేంద్ర ప్రభుత్వం మోయలేని విధంగా ధరలు పెంచిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. 4వందల నుంచి గ్యాస్ ధరను ఏకంగా 12వందల రూపాయలకు పెంచిన ఘనత ప్రధాన మంత్రికే దక్కుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాల ధరలు ఆకాశానికి అంటిన విషయం వాస్తవం కాదాఅని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏండ్ల తరబడిగా ఉన్న నీటి కష్టాలను ముఖ్యమంత్రి కేసిఆర్ తీర్చారన్నారు. తాగునీటి కోసం వ్యవసాయ బావులను ఆశ్రయించిన రోజుల నుంచి ఇంటికే మిషన్ భగీరథ నీరు వచ్చేల చేసింది కేసిఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు భారీగా బైక్ ర్యాలీతో చేరుకున్నారు. ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయ కులు గురుమూర్తిగౌడ్, జగన్, కుబేర్, నోములు, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశం, రాణి కిష్టయ్య, ప్రమీల గోపాల్‌రెడ్డి, బుజ్జమ్మ, ఆశయ్య, కవిత రవీందర్, వెంకట్‌రాములు, మల్లేశం, స్రవంతి శ్రీనివాస్, కిషన్, సుదర్శన్, లింగారెడ్డి, సంగప్ప, తిరుపతి రెడ్డి, నవీన్, లక్ష్మీదుర్గయ్య, దాసు, సుభాష్‌గౌడ్, గౌస్ బాలాగౌడ్, ధానయ్య, అంజయ్య, దత్తురాజ్, ఇమానియల్, బాబాగౌడ్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సభకు బైక్‌ర్యాలీగా వస్తున్న బిఆర్ఎస్ నేతలు

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మద్యాహానికి బానిసైన వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన జలగిరి రమేష్ (35) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో తరుచూ భార్య శివలక్ష్మితో గోడవపడేవాడు. భర్త తాగుడు మానకపోతుండటంతో ఈ నెల 17న భార్య పుట్టింటికి వెళ్లింది. మంగళ వారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని తరుణంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యా చేసుకున్నాడన్నారు. విషయం గమనించి కుటుంబ సభ్యులు రమేష్‌ను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారు. మృతుడి భార్య శివలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## బిఆర్ఎస్ సర్కారు దేశానికే ఆదర్శం

**తొగుట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

టి.సాధించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికి అదర్శంగా నిలిపిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని గుడికందుల, గోవర్దనగిరి, వర్దరాజ్‌పల్లి,లో బిఆంఎస్ పార్టీ బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ కొమురయ్య తదితరులు మాట్లాడారు. గుడికందుల బూత్ కమిటీ అధ్యక్షులుగా గురువారెడ్డి, ఈశ్వర్,నర్సింలు, కమలాకర్, సోషల్ మీడియా ప్రతినిధిగా కిష్టయ్య, గోవర్ధనగిరి బూత్ కమిటీ అధ్యక్షులుగా రాఘవులు, సోషల్ మీడియా ప్రతినిధిగా పరమేష్, వర్దరాజ్‌పల్లి బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎర్వజనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోతుగంటి రాజిరెడ్డి, ప్రతినిధులుగా కోతి సంతోష్, కమలాకర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. వంద ఓటర్లకు ఒక ఇంచార్జిని నియమించారు. ప్రజాప్ర తినిధులు, పార్టీ శ్రేణులు గోవర్దన్‌రెడ్డి, ఎల్లం, కనకయ్య,శరత్, రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, పులి రాజు, నంట పరమేశ్వర్‌రెడ్డి, బైరయ్య, బాల్‌రెడ్డి, కనకయ్య, సుతారి రమేష్, నర్సింలు, స్వామి, శ్రీనివాస్, కనక య్య, యాదయ్య పాల్గొన్నారు. అనంతరం బూత్ కమిటీల అధ్యక్షులు, ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.



బూత్ కమిటీ నూతన అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

# పైసలిస్తేచాలు.. అటవీ భూమికి పట్టాలు

**గ్రామాల మధ్య చిచ్చు రేపిన పోడు.. ప్రజాప్రతినిధులకు పర్సెంటేజీల పర్వం**



అటవీ భూములలోకి వచ్చిన పక్క మండం వారిని అడ్డుకునేందుకు వెళుతున్న దృశ్యం

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** పోడు భూములతో పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేసింది. తమ పరిధిలోని అటవీ భూములలోకి పక్క మండలానికి చెందిన తండా వాసులు చొరపడటమే కాకుండా అడ్డు వస్తే దాడులు చేయడానికి వెనుకాడటం లేదు. వివరాల్లోకి వెళితే... అన్నారం, అబ్లాపూర్, చిత్రయాల్ గిరిజన తండా, నామాపూర్ శివారులోని వందలాది అటవీ భూమి గ్రామాల పక్కనే ఉంది. దీంతో అక్కడి అక్రమార్కులు ఓ నాయకుడిని ఏర్పాటు చేసుకుని డబ్బు కొట్టు, అటవీ భూమి పట్టు అన్న చందంగా పనులు కొనసాగుతున్నాయి. జాతీయ అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యతలను మరిచి అప్పనంగా వస్తుదని అందిన కాడికి పోడు భూముల సాకుతో కంపార్ట్‌మెంట్ 66, 67, 68, 70లో అటవీ భూములను స్వాధీనం చేసుకునేందుకు నామాపూర్, దుర్య, లక్ష్మణ్, వసురాం నాయక్ తండా, చిత్రియాల్ తండా, టేక్మాల్ మండలంలోని చంద్రుతండా వాసులు అందిన కాడికి దోచుకునేందుకు జాతీయ అటవీ భూముల లోని సంబంధిత శాఖ అధికారులు లక్షలాది రూపాయలు వెచ్చింది నాటి నుంచి పెంచి పోషిస్తున్న మొక్కలను తొలగించి హెక్టార్ల కొద్ది భూములను చదును చేస్తుండటంతో మా శివారులోని భూములలకి వచ్చేందుకు మీ రెవరంటూ మూడు గ్రామాల మధ్య చిచ్చు రాజేసింది. మండల పరిధిలోని నామాపూర్, చిత్రియాల్, గాజులగూడెం, కొడుపాక, అబ్లాపూర్, అన్నారం గ్రామాల శివారులో కంపార్ట్‌మెంట్ 70లో వందల ఎకరాలు జాతీయ అటవీ భూమి ఉంది. అటవీ భూమి పక్కనే ఆయా గ్రామాల పొలిమేర శివారుల వద్ద రైతుల వ్యవసాయ భూములు ఉండటంతో అందిన కాడికి దండుకుంటున్నారని తలంచిన అటవీ శాఖ అధికారులు అటవీ భూములను రక్షించాలన్న తలంపుతో ఆ శాఖ అధికారులతో సర్వే చేయడమే కాకుండా జియోటాగ్ పొందుపర్చడంతో పాటు అటవీ భూమి హద్దులను గుర్తించి కందకాలను సైతం ఏర్పాటు చేసి 2022 లక్షలాది రూపాయలు వెచ్చించి మొక్కలను నాటి పెంచి పోషించసాగారు. అయితే ప్రభుత్వం 25 ఏండ్లుగా అటవీ భూములలో సాగు చేసుకుంటున్న రైతులకు భూ హక్కులుకల్పించాలని తలంచి పోడు భూములలో సాగు రైతుల ద్వార అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. దీంతో పోడు భూములలో వ్యవసాయం చేయకున్నా పక్కనే తమ పంట పొలాలు సాకుతో అందిన కాడికి దోచుకోవాలన్న తలంపుతో అటవీ శాఖ అధికారులు నాటిన పచ్చన మొక్కలను తొలగించి భూములను చదును చేస్తున్నారు. అయితే అటవీ భూములలో అక్రమంగా చొరబడుతుంటే అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధులు వారిచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడి వారికి అండదండలు ఇవ్వడంతో పక్కమండలాల్లోన చంద్రు తండా వాసులు సైతం చొరబడటంతో నాలుగు గ్రామాల మధ్య చిచ్చు పెట్టింది.

### అక్రమానికి పాల్పడితే సొమ్ము చెల్లింపులు

అటవీ భూమి అక్రమాణలో పాల్పంచుకుంటే సొమ్ము చెల్లించాలని లేని పక్షంలో అటవీ భూమిలోకి చొరబేడేందుకు హక్కు లేదని ఓ నాయకుడిని ఏర్పాటు చేసుకుని మరీ ఇంటికి ఇంత చెల్లించాలని వసూలు చేసే మరీ అటవీ భూములను అక్రమణకు తెరలేపారు. అటవీ భూములలోకి అక్రమంగా చొరబాటు దారులను ప్రజాప్రతినిధులు అడ్డు రాకుండా పర్సంటీజేల పర్వం లేవనెత్తి కొందరికి డబ్బులను సైతం అందచేసినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా అటవీ భూములలో కొంత మేర భూమిని కేటాయిస్తున్నామని హామీలను సైతం ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వార తెలసింది.

### పట్టింపులేని అటవీ అధికారులు

అటవీ భూముల ఆక్రమణను అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరించడంతో ఆక్రమార్కుల ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. అటవీ భూమి ఆక్రమణకు గురవుతున్నాయని స్థానికుల సంబంధిత సెక్షన్, రేంజ్, జిల్లా అటవీ శాఖ అధికారులకు చరవాణి ద్వారా సమాధానం అందించినా చర్యలు తీసుకో వాల్సింది పోయి వస్తామని మాటల ద్వార దాటవేస్తూ వస్తున్నారు. జిల్లా అధికారి తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల ప్రజలు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా అటవీ భూములను రక్షించాల్సిన బాధ్యత కల్గిన జిల్లా అధికారి తీరుపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రమాదంలో సంగుపల్లి పాఠశాల

**-అర్ధరాత్రి పైకప్పు పెచ్చులూడిపడి తప్పిన ముప్పు**

**-పాఠశాలను పరిశీలించిన గడా అధికారి ముత్యంరెడ్డి**

**గజ్వేల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):**

శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడి కిందపడిన సంఘటన గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లిలో చోటుచేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడి కింద పడిపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా భవనం పెచ్చులు ఊడి పడడంతో పాఠశాలలోని సామాగ్రి పాక్షికంగా ధ్వంసమయ్యాయి. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, ప్రదీప్‌కుమార్‌లు బుధవారం ఉదయం పాఠశాలకు చేరుకోగా జరిగిన సంఘటన చూసి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో గడా అధికారి ముత్యంరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, కూరాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మన్నె కృపానందం, మల్లేశం, గ్రామస్తులు పాఠశాలకు చేరుకొని పరిశీలించారు. అనంతరం గడా అధికారి ముత్యంరెడ్డి మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలను పునఃర్నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. సంగుపల్లిలో మోడల్ పాఠశాలను



పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిన దృశ్యం



1 పాఠశాలపై పెరిగిన మర్రి చెట్టు
2 పాఠశాలను పరిశీలిస్తున్న గడా అధికారి ముత్యంరెడ్డి

ఏర్పాటు చేసేందుకు మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్తానన్నారు. పాఠశాల శిథిలావస్థలో ఉందని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళి మన ఊరు మన బడి పథకం వర్తించేలా చేస్తామన్నారు.

### సిఎం ఇలాకాలో పాఠశాల దుస్థితి

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి సంగుపల్లి పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 70 మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులతో కొనసాగుతుంది. పాఠశాల వాతావరణం చూస్తే బూత్ బంగ్లాను తలపించేలా ఉంది. సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో సంగుపల్లి పాఠశాలను ఎంపిక చేయకపోవడం అక్కడి విద్యార్థుల దురదృష్టకరం. ఏ సమయంలో భవనం కుప్పకూలుతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ విద్యను కొనసాగిస్తున్నారు. అలాగే ఈ పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలు సైతం శిథిలావస్థకు చేరుకున్నాయి. విద్యార్థులకు బాత్రూమ్‌ల సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిలో ముందంజలో ఉండగా మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి గ్రామంలో రోడ్డుకు పక్కనే శిథిలావస్థలో ఉన్న పాఠశాల అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. పాఠశాలపై ఏకంగా మర్రి చెట్టు పెరిగి పాఠశాల గోడలు బీటలు వారాయి. ఏదిఏమైనా పాఠశాల భవనం పైకప్పు పెచ్చులు రాత్రి పడడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పొచ్చు.

## మన ఊరు మన బడి పనులు

# రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలి




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గంలో మన ఊరు మన బడి పథకంలో చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను రాష్ట్రానికే అదర్శంగా నిలిచేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల హెచ్‌ఎంలు, ఎంఈఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఏజెన్సీలతో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం కింద చేపడుతున్న పనులను మే 15 వరకు పూర్తి చేసి పాఠశాలల పున ప్రారంభం వరకు కొత్త పాఠశాలల్లో పిల్లలు వుండేలా చూడాలన్నారు. పాఠశాలల్లో టెండర్ పనులు ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు రోజు వారీగా సమన్వయంతో పర్యవేక్షణ చేస్తూ కాంట్రాక్టర్‌తో పనులు చేయించాలని అధికారులను అదేశించారు. కొండపాక మండలంలో పనులు నత్తనడక నడుస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఈజీఎస్ పనుల్లో వేగం పెంచేందుకు చర్య లు తీసుకోవాలన్నారు. సమీక్షలో అధికారులు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 26 వరకు సమ్మర్ క్యాంపు

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల అధ్వర్యంలో ఈ నెల 22 నుంచి మే 6 వరకు స్పార్క్‌లెస్ పేరుతో సమ్మర్ క్యాంపు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసిన రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అయా రంగాల్లో స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. గురుకుల విద్యా సంస్థల్లో స్పార్ క్లెస్ ప్రో గ్రాం ద్వారా నిర్వహించే సమ్మర్ క్యాంప్స్ కార్యక్రమం వాల్ పోస్టర్‌ను గురుకుల విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్‌తో కలిసి అయన అవిష్కరించారు. స్కిల్స్ భవిష్యత్తుల్లో ఎంచుకున్న రంగాల్లో విజయవంతంగా రాణించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ కాలేజీలో చిత్రలేఖనం, యాంకరింగ్, ఉపన్యాసం, యువ జర్నలిస్టు వెస్టర్న్ డాన్స్ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తొగుట సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కాలేజీలో లైఫ్ స్కిల్స్, వెస్టర్న్ డాన్స్, బ్యూటీ కేర్, బేసిక్ అబాకస్ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యా సంస్థల అర్‌సీఓ నిర్మల, హుస్నాబాద్ గురుకుల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తొగుట ప్రిన్సిపల్ వరూదిని తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్‌కుమార్

## కంటి వెలుగును పరిశీలించిన కలెక్టర్

**పుల్కల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండలంలోని గంగూస్‌పేట గ్రామంలో కొనసాగుతున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ పరిశీలించారు. శిబిరంలో కంటి పరీక్షలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న చికిత్సలపై డాక్టర్, వైద్య సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. కండ్లను పరిక్షించుకునేందుకు వచ్చిన మహిళలో కలెక్టర్ పలు విషయాలను అడిగితెలుసుకున్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాల వయసు నిండిన వారు తమ తమ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిబిరాల్లో కండ్ల పరీక్షలు చేయించుకుని ఉచితంగా కంటి అద్దాలను, శస్త్ర చికిత్సలను చేయించుకుని తమ కండ్లకు కష్టాలు లేకుండా చూసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ప్రతి నిత్యం తమకు అందించిన టార్గెట్ మేరకు కంటి పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఆర్ఐ నాగరాజు తదితరులు ఉన్నారు.

## బలవంతపు భూసేకరణ ఆపాలి : ఎమ్మెల్యే



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, ప్రభాతవార్త:** దళితుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ సంగారెడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) హెచ్చరించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం రైతులతో పలు విషయాలను అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని 165 సర్వే నంబరులో అనేక సంవత్సరాలుగా దళితులు భూములను సాగు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. భూముల ధర ఆకాశానికి అంటడంతో దళితుల భూములపై ప్రభుత్వ కన్ను పడటం సరికాదన్నారు. అప్పుడేమో దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తామని హామి చేసిన ప్రభుత్వం ఇప్పుడేమో వారి జీవనాధారమైన భూములను తీసుకునేందుకు కుట్రలు పన్నడం తగనదని హెచ్చరించారు. అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా రైతుల పక్షాల ఉండాలని సూచించారు. సిపియం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణను ఆపాలన్నారు. గత 70 సంవత్స రాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తీసుకునేందుకు ప్రభుత్వం యత్నించడం తగదని హెచ్చరించారు. రాజకీయ పార్టీల సమావేశాలు ఏర్పాటు చేసి, రైతుల అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సిన తహసీల్దార్ ఇష్టారాజ్యాం గా పనులు చేపడుతూ దళితులను ఇబ్బందులకు గురిచేయడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. తహసీల్దార్ తన తీరును మార్చుకోకుంటూ జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో రామ్‌రెడ్డిడ, చిరంజీవి, అరుణ్, రైతులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి

# స్పోర్ట్స్ మీట్స్ : సీపీ శ్వేత



వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న సీపీ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ పరిధిలో వున్న పోలీసు అధికారులు, సిబ్బంది మానసిక ఉల్లాసం స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించడం జరుగు తుందని సీపీ శ్వేత చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బందికి స్పోర్ట్స్ మీట్స్‌లో భాగంగా బుధవారం బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించి ఆమె మాట్లాడారు. అధికారులు, సిబ్బంది మానసిక ఉల్లాసంతోపాటు ప్రతి రోజు రన్నింగ్, వాకింగ్, యోగ, స్పోర్ట్స్ అడుతూ అరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రపంచంలో ఆరోగ్యానికి మించింది మరొకటి లేదని, ఆరోగ్యంగా వుంటే ఏదైనా సాధించవచ్చున్నారు. ఈ పోటీలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏఆర్ అడిష నల్ డీసీపీ రామచంద్రారావు, ఎస్‌బీ సీఐ రఘుపతిరెడ్డి, టూటౌన్ సీఐ రవి కుమార్, త్రీటౌన్ సీఐ బాను ప్రకాష్ పాల్గొన్నారు.

### సంఘటన జరిగిన స్థలానికి పది నిమిషాల్లో చేరుకోవాలి

ప్రకృతి వైపరీత్యాలు, శాంతి భద్రతల సమస్యలు, సెన్సిటివ్ ప్రాబ్లమ్స్ జరిగినపుడు పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి 5 నుంచి 10 నిమిషాల్లో చేరుకోవాలని సీపీ శ్వేత సూచించారు. సెక్యూరిటీ ప్లాన్, కమ్యూనికేషన్ వ్యవస్థపై పోలీసు అధికారులకు సీపీ కార్యాలయంలో 1 రోజు వర్క్ షాప్ నిర్వహించారు. వీహెచ్ ఎఫ్ సెట్ ద్వారా గానీ, ఫోన్ ద్వారా గానీ కంట్రోల్ రూం నుంచి వచ్చే సమాచారాన్ని మెసేజ్‌ను ప్రతి ఒక్కరు షేక్ చేసుకోవాలన్నా రు. ఇతర జిల్లాల బార్డర్ పోలీసు స్టేషన్‌లో వున్న అధికారులతో ఎప్పటికపుడు కమ్యునికేషనల్ పెంచుకోవాలన్నారు. అంతకు ముందు పోలీసు సిబ్బంది బ్లూకోట్స్, పెట్రో కార్, నైట్ డ్యూటీ అఫీసర్స్, ఎస్ఐలు, సీఐలు, ఏసీపీలు, అడిషనల్ డీసీపీలు ఏ ప్రదేశానికి ఎలా చేరుకోవాలో జిల్లా రూట్ మ్యాప్ ద్వారా కమ్యు నికేషన్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు, జలమండలి పనులను పర్యవేక్షిస్తున్న మహాలక్ష్మీ

## సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల మన్ననలను పొందాలి

హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:హిమాయత్‌నగర్ డివిజన్ లోని మినర్వా కాఫీ షాప్ ప్రక్కనే ఉన్న వీధిలో జరుగుతున్న మున్సిపల్, జల మండలి పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ పర్యవేక్షించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రజా ధనం వృధా కాకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని, ప్రజల మన్నలను పొందాలని ఆమె ఈ సందర్బంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి పేరు రాజు, జలమండలి అధికారి మహేందర్‌రెడ్డి, రోడ్ ఇన్‌స్పెక్టర్ శివ, రాష్ట్ర బిజెపి నాయకుడు జి.రామన్‌గౌడ్, నాయకులు సందీప్, సత్యంగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న మంత్రి

సికింద్రాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : బన్సీలాల్‌పేట్ డివిజన్ లోని పద్మారావునగర్‌లో గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రూ. 74.40లక్షలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. పద్మారావునగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా గల సప్తగిరి ఆపార్ట్‌మెంట్ వద్ద 17.70లక్షల వ్యాయంతో చేపట్టనున్న సీసీరోడ్డు, బాలాజీదాబా సమీపంలో గల గరుడ పురుమాళ్ అపార్ట్‌మెంట్ వద్ద రూ.3.20 లక్షల వ్యాయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డీ మార్ట్ సమీపంలో రూ. 24.70 లక్షల వ్యాయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు.

## మర్రి రాజశేఖర్ రెడ్డికి అభినందనలు తెలిపిన 5వ వార్డు నేతలు



కంటోన్మెంట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిని బుధవారం సౌజన్య కాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో 5వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు పి.కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెంట శ్రీహరిలు కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 5వ వార్డులో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని చేపట్టేందుకు హాజరు కావాలని రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, షర్వీన్, వేణుగోపాల్ చారి, రవి, చొల్లేటి రమేశ్, నాగేందర్ యాదవ్, రేపాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో మేలు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: బిజెపి వైపు యువత అడుగులు వేస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడకు చెందిన పలువురు యువకులు బుధవారం బిజెపిలో చేరారు. మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈటల సమక్షంలో వారు పార్టీలో చేరారు. రాష్ట్రశాఖ మాజీ ఉపాధ్యక్షులు పెద్ది మోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిల ద్వారా ఇతర పార్టీకి చెందిన యువకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈటల వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు ఎంతో ప్రయోజనం కల్గుతుందని రాష్ట్ర వ్యాప్తంగా యువత బిజెపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే ఈటల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మండల శాఖ ప్రధానకార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు కొత్త బాలుయాదవ్, కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రమేశ్‌నాయుడు, నరేందర్‌రెడ్డి, వేమన్‌ప్రభ, ఉదయ్, పవన్‌కుమార్, సాయి, బాలకృష్ణ, అర్జున్‌యాదవ్, శివ, వినోద్‌కుమార్, నవీన్, శివ, తరుణ్‌సాయి, సుమంత్, తేజ బన్నీ, ధర్మతేజ, దినేశ్, ప్రశాంత్‌రెడ్డి, భరత్, సిద్దు, సునంద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశాలు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త: పచ్చదనం, పరిశుభ్రత ఉండే విధంగా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని చైర్మన్ ప్రాతినిథ్యం వహిస్తున్న 5 వ వార్డులో వార్డు సమావేశం చైర్మన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. వార్డులో పర్యటించి స్థానికంగా ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్, ఎ. సురేశ్, నాయకులు రాధారపు శ్రీశైలం, జితేందర్ నాయక్, నల్లవెల్లి రమేశ్, నల్లవెల్లి మురళి, సంతోశ్ నాయక్, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 21న హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావుకు అభినందనసభ

సైఫాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్‌కు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లె నాగేశ్వర్‌రావుకు ఈ నెల 21న నగరంలో అభినందన సభ ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్‌యాదవ్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు సభ ప్రారంభమవుతుందని, హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సభలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని, జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి, జస్టిస్ భీమపాక నగేశ్, జస్టిస్ పుల్లా కార్తిక్, రాష్ట్ర హైకోర్టు జనరల్ బి.ఎస్.ప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆయన వివరించారు. దేశ చరిత్రలో తొలిసారిగా హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాగేశ్వర్‌రావు ఎన్నిక చారిత్రాత్మకమని ఆయన చెప్పారు.

## లంగర్‌హౌస్ డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి



అంబేద్కర్ నగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న వజీ ఉజ్జమా సిద్దికి

మెహిదీపట్నం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త : లంగర్‌హౌస్ డివిజన్‌ను అన్నిరంగాలలో అభివృద్ధి చేసి సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని స్థానిక కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్దికి అన్నారు. కోట్లాది నిధులతో డివిజన్ లోని పలు బస్తీలు, కాలనీలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. బుధవారం అంబేద్కర్‌లో ఎం.పి అసదుద్దీన్ ఓవైసీ నిధులతో మంజూరైన డ్రైనేజీ పనులను ప్రారంభించి మాట్లాడారు. వేసవి ప్రారంభం కావడంతో డివిజన్‌లో తాగునీటి సమస్యలు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అవసరమున్న చోట అంతర్గత సీసీ రోడ్లు, ప్రధాన రహదారులను వేయడం జరిగిందన్నారు. అంబేద్కర్‌నగర్‌లో ప్రారంభమైన డ్రైనేజీ పనులు స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. ఆయన వెంట నాయకులు మజ్లిస్ పార్టీ సీనియర్ నాయకులు మాతంగి రమేష్, రమేష్‌సింగ్, సంజయ్ స్థానికులు ఉన్నారు.

## ముస్లింలకు రంజాన్ పండుగ అత్యంత పవిత్రమైనది

**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య**




కానుకలు అందజేస్తున్న మేయర్ కావ్యడిప్యూటీ మేయర్ శ్రీనివాస్ తదితరులు

జవహర్‌నగర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త : ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తాలు కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కులమతాలకు తేడా లేకుండా రంజాన్, దసరా, క్రిస్మస్ పండుగలనుపేదలు సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వం కానుకలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో ప్రభాకర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో రంజాన్ పండుగ తోఫాలు పంపిణీ



మైనార్టీలకు రంజాన్ పండుగ తోఫాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రంజాన్ పండుగ సందర్బంగా బుధవారం మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలోని మహమ్మదీయ మసీదు,ప్రేమావతి పేట మసీదులో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మైనార్టీలకు రంజాన్ పండుగ తోఫాలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కలసి మెలిసి ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు. ముస్లింలకు కార్పొరేటర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మజరుద్దీన్, షేక్ ఇషాక్, ఇలియాస్ ఖాన్, మహ్మద్ షకీల్, మహ్మద్ అన్వర్, అధ్యక్షులు యూసుఫ్ బిన్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ జావిద్, సంయుక్త కార్యదర్శి అలీ బిన్ సల్మాన్,మల్లేష్ యాదవ్, టి.సుధాకర్ రెడ్డి,బి.నర్సింహ్మ,ఎన్.మురళీధర్‌రెడ్డి,రఘు ముది రాజ్,శ్రీధర్ ముదిరాజ్, ఎడ్లకడి రవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్ సభ్యులుగా బి.క్రిష్ణ మంగారావు



ది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్ సభ్యులుగా ఎన్నికైన బి.క్రిష్ణ మంగారావును ఉద్యోగులు అభినందిస్తున్న దృశ్యం

చార్మినార్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (మింట్– కాంపౌండ్ హైదరాబాద్) సభ్యులుగా బి.క్రిష్ణ మంగారావు 77 ఓట్లతో గెలు పొందారు.నగరంలోని మింట్ కాంపౌండ్‌లో బుధవారం ది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్‌కు ఎన్నికలు జరిగాయి.అత్తాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పని చేస్తున్న విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ బి.మంగారావు సౌత్ సర్కిల్ మూడు నుంచి సొసైటీ ఎన్నికల్లో పోటీ చేశారు.కాగా సౌత్ సర్కిల్ మూడు నుంచి ముగ్గురు పోటీ చేయగా వారిలో లైన్ ఇన్‌స్పెక్టర్ బి.మంగారావుకు 77 ఓట్లు లభించాయి.ఈ సందర్బంగా సొసైటీ సభ్యులుగా గెలుపొందిన మంగారావు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. సౌత్ సర్కిల్ మూడుకు చెందిన పలువురు ఉద్యోగులు మంగారావును శాలువ కప్పి అభినందించారు.

## కళాత్మకంగా నాగభూషణం శతజయంతి వేడుకలు



నాగభూషణం కుమార్తె దంపతులను సన్మానిస్తున్న రమణాచారి, అయాచితం, ఆకృతిసుధాకర్

రవీంద్రభారతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : రంగస్థల, చలనచిత్ర రంగంలో నటించిన ప్రతీ పాత్రకు ఆఖరికి విలనిజానికి కూడా ప్రాణంపోసి ఒప్పించి మెప్పించి ప్రేక్షకులందరిచేత చప్పట్లు, హర్షధ్వానాలు, శుభాభినందనలు పొందిన ఏకైక నటుడు ప్రఖ్యాత రంగస్థల, సినీనటుడు నాగభూషణం అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అభివర్ణించారు. నాగభూషణం నటించిన రక్తకన్నీరు నాటకం 5వేలకుపైగా ప్రదర్శనలనిచ్చి చరిత్ర సృష్టించిందని, విలనిజం, హాస్యం, వ్యంగ్యం ఇలా ఎలాంటి పాత్రనైనా రక్తికట్టించారని కొనియాడుతూ ఘననివాళులర్పించారు. అయాచితం శ్రీధర్ అధ్యక్షోపన్యాసంలో నాగభూషణం అత్యంత ప్రతిభాశాలైన నటుడని, తెలుగునాట వాడవాడలా ప్రదర్శించిన రక్తకన్నీరు నాటకం తెలుగుజాతి ఏనాటికీ మరువదన్నారు. బుధవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు ఆకృతి సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. కె.వి.రమణాచారి, అయాచితం శ్రీధర్, ఆకృతి సుధాకర్, ఫిక్కీ సీఎండి జగదీష్ చంద్ర, సింగపూర్ ప్రముఖుడు పేరి వెంకటరమణ, మోహనకృష్ణ, చేపూరి శంకర్ తదితరులు పాల్గొని నాగభూషణం కుమార్తె భవనేశ్వరి, మీర్ దంపతులను ఘనంగా సన్మానించి, అనంతరం నాగభూషణం కు ఘననివాళులర్పించారు. సభకుముందు వర్ధమాన గాయకులు వెంకీ, వినయ్, నాగవేణి, విజయ్‌ల సినీసంగీత విభావరి ఆహుతులను ఎంతగానో అలరించి ఆకట్టుకుంది.

## సొంత భవనాలు లేని హాస్టళ్లను మూసివేయడం సరికాదు

**బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, నీలం వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ 125 అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కానీ అదే అంబేద్కర్ వారసులైన ఎస్సీ, ఎస్టీ, బిడ్డలకు హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించకుండా ఉన్న హాస్టళ్లను మూసి వేయించడానికి ఆదేశాలు ఇవ్వడం అంబేద్కర్ వారసులకు సిఎం కెసిఆర్ ఇచ్చే గౌరవం ఇదేనా అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈమేరకు బుధవారం బిసిభవన్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటికే హాస్టల్ విద్యార్థులకు సొంతభవనాలు లేవని తాము పోరాటం చేస్తుంటే ఉన్నకొద్ది హాస్టళ్లలో పిల్లలు లేనిచోట మూసేయాలని ఆదేశించడం తగదన్నారు. హాస్టళ్లలో విద్యార్థులు లేకపోతే గ్రామాల్లోని పేదపిల్లల్ని చేర్చి చదివిస్తే రేపు ఐఏఎస్‌లు, ఐపిఎస్, ఇంజనీర్లు అయితే ఆఘనత కూడా సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు. అలాగే గత 9నెలలుగా ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్ల మెస్ బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టళ్లలో కరెంట్ బిల్లులు గత 10నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పరీక్షల సమయంలో కరెంట్ కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. హాస్టళ్లకు గుడ్లు,పప్పులు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు అప్పులపాలయ్యి నిత్యావసర సరుకులు సరఫరాను మానేస్తామని అంటున్నారని దీని మూలంగా హాస్టళ్లన్నీ మూతపడే పరిస్థితి వస్తుందని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కావును సిఎం కెసిఆర్ స్పందించి వెంటనే మెస్‌ఛార్జీలు,కరెంట్ బిల్లులు చెల్లించి గ్రామీణప్రాంతాల్లోని విద్యార్థులను హాస్టళ్లలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బిసి అధికారిపై దుష్ప్రచారం మానుకోవాలి

**బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్**

హైదరాబాద్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: ఖమ్మంలో ఇఫ్తార్ విందులో తెలంగాణ హెల్త్‌డైరెక్టర్ గడాల శ్రీనివాస్ ప్రసంగాన్ని పట్టుకుని కొంతమంది ట్రోల్స్ చేయడం వారి పరువు ప్రతిష్టను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో రాయడం సరైన పద్దతి కాదని బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో అనేక మంది అధికారులు గొప్పహోదాలో ఉండికూడా ముఖ్యమంత్రి మంత్రులతో చనువుగా వ్యవహరించినా వారెవరిపైనా రాని దుష్ప్రచారం కేవలం గడల శ్రీనివాస్‌పై మాత్రమే కొంతమంది కక్ష పూరితంగా పనిగట్టుకుని చేస్తున్నారని అందరికీ అర్థమవుతుందన్నారు. గతంలోనూ సిఎం కెసిఆర్ ఆశిస్సులు తీసుకున్నప్పుడు గానీ, ఇతర సమావేశాల్లో ప్రసంగాలను వాడుకుని ఆయనపై అబండాలు వేయడం మంచిపద్దతి కాదన్నారు. ఒక బిసి ఉన్నతాధికారిస్థాయిలో ఉండటం చూసి ఓర్వలేక కొంతమంది వ్యక్తుల చేస్తున్న పని అని విక్రంగౌడ్ ఆరోపించారు.

## మే 5నుంచి జూన్ 4వరకు సమ్మర్ కార్నివాల్

హైదరాబాద్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: వేసవికాలంలో విద్యార్థులు, చిన్నారులు తమ కుటుంబసభ్యులతో ఆనందంగా గడిపేందుకు నెలరోజులపాటు కార్నివాల్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో సమ్మర్ క్యాంప్ పోస్టర్‌న్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వాహకులు కొండల యాదగిరి,బాబురావు, యశ్వంత్ తదితరులు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సమీపంలో కాగజ్‌ఘాట్ విలేజీలోని సిరి నేచర్స్ వ్యాలీ రిసార్ట్‌లో ఈక్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కిడ్స్ సమ్మర్ క్యాంప్, కార్నివాల్ పరేడ్, రెయిన్‌డ్యాన్స్, చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి రాత్రి 8గంటలవరకు అందుబాటులో ఉంటుందని కార్నివాల్ పెరేడ్, వెల్‌కమ్ కిట్‌తో ప్రారంభమై.. ట్రైబల్ డాయన్స్‌తో ముగింపు వేడుక ఉంటుందని పేర్కొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జవహార్ నగర్ కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ బల్లిరోజా శ్రీనివాస్ గుప్తా**

జవహార్ నగర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జవహార్ నగర్ కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ బల్లిరోజా శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని మూడో డివిజన్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల పట్టాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 58 జీవో ద్వారా పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి వారి కలను నెరవేర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బల్లి శ్రీనివాస్ గుప్తా, నంగునూరు అశోక్ గుప్తా పాల్గొన్నారు

## పోచారం మున్సిపల్‌లో ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త: మున్సిపల్ పరిధిలోని ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేసినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని యంనంపేట్‌కు చెందిన గండిపల్లి అరుణకు 39 వేల రూపాయల చెక్కును, నారపల్లికి చెందిన కరుణకుమార్‌కు 30 వేల రూపాయల చెక్కును పంపిణీ చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్, నాయకులు సుర్వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలకు ప్రభుత్వం అందజేసిన కానుకలను బుధవారం ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో మైనారిటీ సెల్ అధ్యక్షుడు అంజాద్ ఆధ్వర్యంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి కొత్త దుస్తులను ముస్లింలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్‌లో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వై. కావేరి ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి తదితరులున్నారు. మండలంలోని కొర్రెముల పంచాయతీ వద్ద ముస్లింలకు గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు వినోదనాగార్జున, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

జవహర్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని జవహర్ నగర్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం కార్పొరేషన్ పరిధిలో నీ మల్కారంలో ఫారుక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జవహర్‌నగర్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జాంగిర్, జవహర్ నగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు భాషవాని కొండల ముది రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఖర్జూరాలు, పండ్లు తినిపించి దీక్షను విరమింపజేశారు. అనంతరం కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుక్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పూడూరు చందర్, నాయకులు సుబ్రహ్మణ్యం, అబ్బు బాయ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

**గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్**

ధర్నాచౌక్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని డెబోరా కాలనీలో కలుషిత మంచినీరు సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ హామీ ఇచ్చారు. బుధవారం డెబోరా కాలనీలో కలుషిత మంచినీరు సరఫరా అవుతూ ఉండటంతో స్థానికులు అస్వస్థతకు గురవుతున్నారని తెలుసుకున్న ఆమె వాటర్ వర్క్స్ అధికారులతో కలసి పర్యటించారు. స్థానికులతో చర్చించిన అనంతరం కలుషిత నీరు ఎక్కడ నుండి సరఫరా అవుతోందో పరిశీలించి, వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయించారు. డివిజన్‌లో ఎక్కడ కలుషిత నీరు సరఫరా అయినా అధికారులు అప్రమత్తమై సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర నాయకులు ఏ.వినయ్‌కుమార్, వాటర్ వర్క్స్ డిప్యూటి జనరల్ మేనేజర్ కార్తిక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బీజేపీ నాయకులు ముత్యాలు, కృష్ణ ప్రసాద్, స్థానికులు జాంగిర్ పాషా, మున్నాభాయ్, అర్షద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిజం దృక్కోణంలో వాసిరెడ్డి సీతాదేవి రచనలు

**తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ మంజులత**



వాసిరెడ్డి సీతాదేవి పురస్కారం అందుకుంటున్న రచయిత్రి కామేశ్వరి

ధర్నాచౌక్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: మార్క్సిజం దృక్కోణంలో వాసిరెడ్డి సీతాదేవి రచనలు చేశారని తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ మంజులత అన్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలోని కళా సుబ్బారావు వేదికపై డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి వంశీ గ్రంధాలయం వంశీకల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వహణలో వాసిరెడ్డి సీతాదేవి సాహితీ పుస్కార ప్రదానోత్సవం జరిగింది. ప్రముఖ రచయిత్రి డి.కామేశ్వరికి వాసిరెడ్డి సీతాదేవి సాహితీ పురస్కారం అందచేసిన అనంతరం మంజులత మాట్లాడుతూ స్త్రీ స్వేచ్ఛ, ఆత్మగౌరవం వంటి అంశాల కథా వస్తువులుగా సీతాదేవి, కామేశ్వరి గ్రహించారని, స్త్రీ సమస్యలపై సంపూర్ణ అవగాహనతో వారు రచనలు చేశారని కొనియాడారు. ఎనభై దశకంలో వారు చేసిన రచనలు నేటికీ అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంకు అధ్యక్షత వహించిన సాహితీవేత్త ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ వాసిరెడ్డి సీతాదేవి, కామేశ్వరి ఇరువురూ కూడా వివేచన కల రచనలు చేశారని, స్త్రీ అస్థిత్వం వారి కథా వస్తువని అన్నారు. అనంతరం శీల సుభద్ర, వాసిరెడ్డి నారాయణరావు, ప్రముఖ రచయిత్రులు సీతాదేవి, కామేశ్వరిల రచనల గురించి మాట్లాడారు. వంశీరామరాజు స్వాగతం పలికిన ఈసభకు డాక్టర్ సుధ నిర్వహణ చేశారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని జామియా మస్జీద్ ఆవరణలో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఇక్కడ ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మస్జీదులో ప్రార్దణల అనంతరం మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాసదీక్షలో పళ్లను తినిపించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రంజాన్‌కు దుస్తుల పంపిణీ, షాదీముభారక్ పథకం కింద ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116లు సర్కార్ ఇస్తుందన్నారు. ఈసందర్భంగా మంత్రిని మస్జీదు కమిటీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు వరిగంటి వెంకటేశ్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మస్జీదు కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త: మండు వేసవిలో ప్రయాణీకుల దాహార్తిని చలివేంద్రాలు తీర్చుతాయని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజి గూడలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చైర్మన్ సమక్షంలో ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ డైరక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణీకులకు మంచి నీరు అందించడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ సురేశ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, బి. రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి, తిలక్ నాయక్, సంతోశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల ఆర్థికాభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

కీసర, ఏప్రిల్ 19,ప్రభాతవార్త : ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.బుదవారం మున్సిపల్ కార్యాలయంలో ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముస్లింలను ఎంతగానో ఆదుకుంటుందన్నారు.వారి సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం షాదీ ముబారక్ పథకం అమలు చేసి వారికి ఒక లక్షకు పైగా రూపాయలు అందజేసి ఆదుకుంటుందన్నారు.అంతే కాకుండా రంజాన్ పండుగకు వారికి నిత్యావసర వస్తువులను కూడా అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ వాణిరెడ్డి,మేనేజర్ చంద్రశేఖర్,వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు ఆదామ్ షఫీ, యూత్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సాయినాధ్‌గౌడ్,శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.



ముస్లిం మహిళలకు రంజాన్ కానుక అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** మైనార్టీల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కానుకలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు ప్రతి సంవత్సరం తోఫాను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తహసీల్దార్ బాల్‌రాజు, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, స్థానిక కౌన్సిలర్లు రహీం, బొగ్గుల చందు, గోపాల్‌రెడ్డి, ఊడెం కిషన్‌రెడ్డి, మల్లేశం, పంబాల శివకుమార్, ఉమర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి : సర్పంచ్



మాట్లాడుతున్న సర్పంచ్ శోభరాణి

**రాయపోల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ శోభరాణి అన్నారు. రాయపోల్ మండలం అనాజిపూర్‌లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రసాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పోషకహారంపై వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ డెబోరారాణి, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, సరస్వతి, పద్మ పాల్గొన్నారు.

### వికలాంగురాలికి ఎలక్ట్రిక్ సైకిల్ అందజేత

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని రాయవరం గ్రామానికిచెందిన దబ్బెట లక్ష్మి వికలాంగురాలు కావడంతో సర్పంచ్ కుక్కల పావని కనకరాజు ఈ విషయాన్ని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లకు తెలిపింది. ఈ విషయాన్ని వారు మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి హరీష్‌రావు లక్ష్మికి ఎలక్ట్రికల్ సైకిల్ ప్రభుత్వం తరపున అందజేయగా దానిని బుధవారం లక్ష్మికి దేవి రవీందర్, మాదాసు శ్రీనివాస్, సర్పంచ్ పావని కనకరాజు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగురాలికి ఈ సహాయం అందించడంతో మంత్రి హరీష్‌రావుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, నవీన్, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలి

**-రోడ్ సేఫ్టీ అథారిటీ డిఎస్‌పి చంద్రభాను**



పోలీసులకు,డ్రైవర్లకు సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని రోడ్ సేఫ్టీ అథారిటీ డిఎస్పి చంద్రబాను, హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిఎస్పి చంద్రబాను,స్థానిక ఎస్ఐ మహేష్‌తో కలసి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువగా కార్డిక్ అరెస్ట్ అవుతున్న వారి సంఖ్య పెరుగుతుందని,అలాంటి వారికి 108 వచ్చే లోపు నిర్వహించే ప్రథమిక చికిత్సను ఎలా చేయాలో వైద్య సిబ్బందితో శిక్షణ ఇప్పించారు.ప్రజలకు ఎల్లవేలలా ఉంటే ఆటో డ్రైవర్లు,పోలీస్ సిబ్బంది సిపిఆర్ చేసి ఎలా కాపాడవచ్చో వివరించారు.ప్రతీ ఒక్కరు ఎలాంటి ప్రమాదాలు జరిగినా చూస్తూ మనకెందుకులే అని ఊరుకోకుండా మానవత్వంతో స్పందించి బాదితులకు సహాయం చేసి వారి ప్రాణాలు కాపాడాలన్నారు.వాహణ దారులు రోడ్డు పై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబందనలు పాటించాలని,అతి వేగంగా వెల్లకూడదని సూచించారు.

### అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి

**హుస్నాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అన్నివర్గాల అభివృద్దే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు.బుధవారం రోజున పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రంజాన్ పండగను పురస్కరించుకుని ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంఒఏమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అందులో బాగంగానే అన్ని మతాల పండగలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కుమారస్వామి,కో ఆప్షన్ సభ్యులు సలీంతో పాటు ముస్లీం సోదర,సోదరిమనులు పాల్గొన్నారు.

### ఈద్గాల వద్ద 'పరిశుభ్రత'

**నర్సాపూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రంజాన్ పండగను పురస్కరించుకొని నర్సాపూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద మున్సిపల్ కయోషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో పురపాలక సిబ్బందిచే పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న ఈద్గాల వద్ద నెలకొన్న చెత్తాచెదారాలను పూర్తిగా తొలగించి పరిశుభ్రం చేయించారు. రంజాన్ పండగ రోజున ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నందున పరిశుభ్రం చేయించామని కయోషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. అంతేగాక ఈద్గాల వద్ద వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

### సామాజిక సేవకురాలికి సన్మానం

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఇటీవల నిర్వహించిన హుస్నాబాద్ టూ విల్లర్ మెకానిక్ యూనియన్ నూతన పాలకవర్గం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజూలారెడ్డిని బుధవారం పట్టణంలోని మంజులక్క యువసేన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యూనియన్ అధ్యక్షులు ఉప్పుల వెంకన్న, సలహాదారులు కర్ణకంటి నరేష్, యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో యూనియన్‌కు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఎలగందుల సురేందర్, ఎదులాపురం సత్యం, జంగపల్లి రాజు, ఆనంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మంజూలారెడ్డిని సత్కరిస్తున్న మెకానిక్ యూనియన్ సభ్యులు

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై కెసిఆర్ మొద్దు నిద్ర

**టిపిసిసి ప్రతినిధులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆట లాడుకుంటుందని టిపిసిసి ప్రతినిధులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ మండిపడ్డారు. ఈ మేరకు వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఏప్రిల్ 1 నుండి అమలయ్యేలా చూస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి హరీష్‌రావు చేసిన ప్రకటన బుట్టదాఖలైందన్నారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ రెగ్యులరైజేషన్ విషయంలో తీవ్ర తాత్సారం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఒక కలం పోటుతో కాంట్రాక్టు సమస్యకు పరిష్కారం చెబుతామన్న ముఖ్యమంత్రి కేసిఆర్ ఇప్పుడు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో అసలు కాంట్రాక్టు ఉద్యోగులే ఉండరని చెప్పి మోసం చేశారన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకంలో కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ విధానం అవలంబించడమే మోసపూరిత మన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఎంపికైన ఉద్యోగులను ఔట్ సోర్సింగ్‌గా గుర్తించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జేపీఎస్‌ల సర్వీసుల కొనసాగింపుపై వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, యువ జన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ భరత్‌గౌడ్, అల్లపూర్ మాజీ సర్పంచి సత్యం అన్న, రామాయం పేట పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేష, నవీన్‌చౌదరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ



మాట్లాడుతున్న కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ తదితరులు

### తడి పొడి చెత్త వేరుచేయడంపై కళాజాత ప్రదర్శనలు

**నర్సాపూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ పురపాలక సంఘం కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణా సాంస్కృతిక కళాసారథి సమాచార పౌర సంబంధాల శాఖ సారధ్యంలో బుధవారం నర్సాపూర్ పట్టణంలోని 10,11 వార్డుల్లో తడి, పొడి చెత్తను వేరుచేయుటంపై కళాజాత బృందం కళారూపాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. మూడు రంగుల గల చెత్త డబ్బాలను పెట్టి ఏ చెత్తను ఏ కలర్ డబ్బాలో వేయాల్లో వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ మాట్లాడుతూ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలంటే తడి, పొడి, హానికరమైన చెత్తలను వేరు చేస్తేనే స్వచ్ఛ చెత్త ఆటోలో వేసుకోవడం జరుగుతందన్నారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకొని పరిసరాలను కూడ ఎప్పటి కప్పుడు పరిశుభ్రం చేసకుంటేనే ఎటువంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని కమీషనర్ వెంకటన గోపాల్ సూచించారు. కళాజాత బృందం కళాకారులు పాడిన పాటలు వార్డు ప్రజలను ఎంతగానో ఆకట్టుకోవడమే కాకుండా చెత్తను ఏవిదంగా వేరు చేయాలో వారికి అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తో పాటు 10 వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, 11 వార్డు కౌన్సిలర్ గోద రాజెందర్, పురపాలక సిబ్బంది, మెప్మా సిబ్బంది పుష్ప, రమ్య, అయెషా సోని, రేణుఖ,శోభ, అనిత, మాధవి, పద్మ తదితరులు పాలొన్నారు.

### రెండవ విడత గొర్రెల పంపిణీపై సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న వెటర్నరీ డాక్టర్ రసజ్ఞ

**వెల్దుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం రెండవ విడత గొర్రెల పంపిణీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, తహశీల్దార్ నాగవర్ధన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ రసజ్ఞ మాట్లాడుతూ ఇప్పటి వరకు మొత్తం 233 లబ్దిదారులకు గొర్రెలను మంజూరు చేయడం జరిగిందన్నారు. 151 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మొత్తం 384 లబ్ధిదారులు గొర్రెల మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారని, వీటిని త్వరలో పై అధికారుల ఆదేశాల మేరకు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీపై గొర్రెల పంపిణీ

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడిపై గొర్రెలను అందిస్తుందని జిల్లా పశువైద్యాదికారి విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ఆవుల బాగ్యలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన రెండవ విడుత గొర్రెల పంపిణీపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఒక్కో యూనిట్ ధరను రూ.1.75లక్షల పెంచిందని, లబ్దిదారులతు తమ వాటాను రూ.43,750 జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా 512 మంది లబ్దిదారులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహెందర్‌గౌడ్, ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో గిరిధర్‌రెడ్డి, మండల పశు వైద్యాదికారి గీతా మాలిక, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయశేఖర్‌రెడ్డి



బిజెపి ఎస్సీ మోర్చా కమిటీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన బబ్బురి కృష్ణకు నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

### బిజెపి ఎస్సీ మోర్చా కమిటీ ఏర్పాటు

**నర్సాపూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధి బిజెపి ఎస్సీ మోర్చా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షుడిగా బబ్బూరి కృష్ణ ఎన్నికకాగా ఉపాధ్యక్షుడిగా గుమ్మడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులుగా కర్రె జలందర్, దవులపురం మహేశ్ శ్రీశైలం, కోశాధికారిగా బబ్బురి శ్రీనివాస్, బ్యాగరి మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా రెడ్డిపల్లి శ్రీశైలం, బ్యాగరి నర్సింలు, పల్లె హరికిష్ణ, చింతకుంట నర్సింలు, పొట్ల చెరువు శ్రీనివాస్, గుమ్మడి సురేశ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్సీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నీరుడి చంద్రయ్య, ఎస్సీమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మహెందర్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, పట్టణ ప్రదాన కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలోని పరిశ్రమలో స్థానికులకు అవకాశం కల్పించాలి



నిరాహారదీక్ష చేస్తున్న బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** పట్టణంతోపాటు చుట్టూ ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని భాజాపా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో బిజెపి యువ మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఒక్క కల్వకుంట్ల కుటుంబానికే ఉద్యోగాలు ఉన్నాయని, నిరుద్యోగులకు మాత్రం లేవన్నారు.స్థానికులకు ఉపాధీ అవకాశాలను కల్పించాలని, జిల్లా మండల స్థాయి అధికారులకు ఎన్నో సార్లు విన్నవించుకున్నప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని నూతన పరిశ్రమలను నెలకొల్పినప్పటికి ఎక్కడైనా స్థానికులకు అవకాశం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బిఆర్ఎస్‌కు లిక్కర్ స్కాం,పెపర్ లీకేజిలపై ఉన్న శ్రద్ద యువతకు ఉపాధి అవకాశం కల్పించడంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు పోగుల రాజు, మహేష్, జిల్లా నాయకులు అశోక్, మహెష్, సతిష్, ప్రసాద్, ఆకుల రాజు, మేడి స్వామి,దశరథం, నరేష్, రవి, మంజుల, శివలక్ష్మీ, సయ్యద్, కుమ్మరి స్వామి, వనం నర్సింలు, మల్లికార్జున్, శ్రీను, మేడి శ్రీనివాస్,భూపాల్, రామాయంపేట మండల అధ్యక్షులు శంకర్, నాజమణి, గణేష్ యాదవ్, నవీన్, కార్తీక్ తదితర మండల నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

### శ్రీనివాస్‌గౌడ్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**తొగుట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాన్గల్ గ్రామానికి చెందిన మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అ పార్టీ శ్రేణులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాస్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పని చేసేవారని తెలిపారు అయన మరణం పట్ల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, రైతుబంధు అధ్యక్షులు బోదనం కనకయ్య, ఎంపిటిసి వేల్పుల స్వామి తదితరులు శ్రీనివాస్‌గౌడ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. కాగా శ్రీనివాస్‌గౌడ్ రెండు మార్లు వార్డు సభ్యులుగా, విద్యా కమిటీ చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, మండల పార్టీ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, తల్లి ఉన్నారు.

### గవ్వలపల్లి మాజీ సర్పంచ్ మృతి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గవ్వలపల్లి మాజీ సర్పంచి బగడం బాగయ్య(58) మృతి చెందారు. గత కొంత కాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. భాగ్యనగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో గురువారం మృతి చెందారు. 1995-2000 సంవత్సరంలో టిడిపినుండి సర్పంచిగా గెలుపొంది ప్రజలకు సేవలందించారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

# సీట్ల కోసం సిపిఐ సిద్ధాంతాలకు స్వస్తి...!

**హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

**హుస్నాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** వ్యక్తిగత అవసరాల కోసం సిపిఐ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడం సిగ్గుచేటని హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. బుధవారం బిజెపికార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి బిజెపిపై అవాకులు, చెవాకులు చేస్తుండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలో ఆరు శాతం, పార్లమెంట్‌లో రెండుశాతం సీట్లు లేకపోవడంతోనే సిపిఐకి కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ హోదాను రద్దు చేయడాన్ని చాడ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో సిపిఐ బిఆర్ఎస్ పార్టీకి తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. బడుగు, బలహీన వర్గాలు, రైతులు, కూలీలపక్షాన పోరాటాలు చేయాల్సిన కమ్యూనిస్టుపార్టీ ఎలాంటి ప్రణాళిక లేకుండా ముందుకు వెళుతుండడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటూనే మరోవైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారం, నిరుద్యోగ భృతిపై చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు.ఎప్పటికప్పుడు వ్యక్తిగత అవసరాల కోసం కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ పార్టీలతో పొత్తు పెట్టుకుంటూ తమ సిద్ధాంతాన్ని పక్కన పెడుతున్నారని ఆరోపించారు. కేవలం వారికి కావాల్సినవి రాష్ట్రంలో ఒకటి,రెండు ఎమ్మెల్సీ సీట్ల కోసం ఈతతంగం అంతా చేస్తున్నారని విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో ఆ పార్టీ పెత్తందారులు పెట్టుబడి పార్టీల వైపు వెళుతూ ద్వంద్వవైఖరి అవలంభిస్తుందన్నారు. జాతీయ స్థాయిలో బిజెపిని ఓడిస్తామని చెబుతున్న సిపిఐ రాష్ట్రంలో బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. బిజెపిని ఓడించాలంటే జాతీయ పార్టీలతో పొత్తుపెట్టుకోవాలని హితవు పలికారు. ఆ పార్టీ విధానం ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉందని, ఇక నుండి బిజెపిపై అసందర్భ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి మస్యలను లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లడానికి క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ పని చేయాలని బొమ్మ శ్రీరామ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు,పార్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, వేణుగోపాల్‌రావు, పోలోజు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

**మే 1, 2వ తేదీలలో**

## జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు మే 1, 2వ తేదీలలో ఆయా సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్‌లో నిర్వహించనున్నామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వెంకట శైలేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1న ఉదయం 11 గంటలకు వ్యవసాయంపై 3వ స్థాయి సంఘం, మధ్యాహ్నం 2 గంటలకు స్త్రీ శిశు సంక్షేమంపై 5వ స్థాయి సంఘం, మధ్యాహ్నం 3 గంటలకు సాంఘీక సంక్షేమంపై 6వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా మే 2న మధ్యాహ్నం 12 గంటలకు విద్య, ఆరోగ్యంపై 4వ స్థాయి సంఘ సమావేశం, 2.30 గంటలకు ఆర్థిక, ప్రణాళికపై 1వ స్థాయి సంఘం, 3.30 గంటలకు పనుల పై 7వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించనున్నామన్నారు. సమావేశాల్లో ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు తెలిపే రీతిలో సమగ్ర సమాచారంతో అధికారులు సమావేశాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

### పారిశుద్ధ్య కమిటీ చైర్మన్‌కు అభినందనల వెల్లువ



ఆంజనేయులును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**శివ్వంపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పారిశుద్ధ్య కమిటీ చైర్మన్‌గా నియమితులైన చెన్నాపూర్ గ్రామానికి చెందిన బోల్ల ఆంజనేయులును ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను తిమ్మాపూర్ శివారులోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా సన్మానించారు. అధికార పార్టీలో చురుగ్గా పాల్గొంటున్న ఆంజనేయులును తన కృషి గుర్తించి గౌరవం కల్పించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచులు బోల్ల భారతి భిక్షపతి, చంద్రకళ శ్రీశైలంయాదవ్, బాలమణి నరేందర్, అనూష అశోక్‌గౌడ్, పాల్గొన్నారు.

### మంజీర గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**శివ్వంపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగొట్టిముక్కుల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం మాస్ అవేర్‌నెస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోమారం బ్రాంచ్ మేనేజర్ రవీందర్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు విధివిధానాలపై ఖాతాదారులకు, గ్రామస్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కాగా పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన చాకలి మహేష్ రెండు నెలల క్రితం మృతిచెందాడు. మృతుడి కుటుంబీకులు బ్యాంక్‌లో రూ. 436 ఇన్సూరెన్స్ తీసుకున్నారు. దీంతో మహేష్ మృతి చెందడంతో అతడికి మంజూరైన రూ. 2 చెక్కును మేనేజర్ రవీందర్, సిద్దిపేట ఎఫ్ఐసీ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు చేతుల మీదుగా మృతుడు మహేష్ భార్య రేణుకకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచి చంద్రకళ శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచి ఎం.నవీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సామల వెంకటేష్, కిష్టయ్య, ఆంజనేయులు, వెంకటేష్, మురళీ మనోహర్‌రెడ్డి, లక్ష్మన్, సాయియాదవ్, సీఏ రేణుక, సంతోష, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కొంగోడు గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**కొల్చారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలో బస్టాండ్‌లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం సర్పంచి కుకునూరు మంజులసత్యనారాయణగౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రంలోని కుళాయిలోని నీటిని బాటసారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు గ్రామంలోని బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ



రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫాలను బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ జరుపుకునే రంజాన్ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో వెకంటలక్ష్మమ్మ, తహసీల్దార్ నాగవర్ధన్, సర్పంచి ఆముద భాగ్యమ్మ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, సర్పంచి శేఖర్, వివిధగ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### గోనె మైసమ్మ జాతర కరపత్రాల ఆవిష్కరణ



గోనె మైసమ్మ జాతర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** శ్రీగోనె మైసమ్మ జాతర ఈ నెల 23వ తేదీ నుండి జరగనుంది. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జాతర కరపత్రాలను ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఆరు సంవత్సరాలకు ఒక సారి జరిగే గోనె మైసమ్మ జాతరకు పరిసర ప్రాంత ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు అశోక్‌రెడ్డి, శేఖర్, శేఖాగౌడ్, పలువురు పాల్గొన్నారు.

### నేడు అవగాహన సదస్సు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడుత గొర్రెల పంపిణీని చేపట్టనున్నట్లు పశు వైద్యాధికారి గీతామాలిక తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ నేడు చిన్నశంక రంపేటలోని శ్రీనివాస ఫంక్షన్‌హల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా పాల నాధికారి రాజర్షి షా, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే మండలస్థాయి అవగాహన సదస్సుకు లబ్ధిదారులు పాల్గొనాలని సూచిం చారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు గొర్రెల పెంపకం, మందుల వినియోగంవంటి అంశాలపై లబ్ధిదారులకు పలు సూచనలు చేయన్నుట్లు ఆమె తెలిపారు. లబ్ధిదారులు బ్యాంకు, ఆధార్ పత్రాలను వెంట తెచ్చుకోవాలనిన్నారు.

### గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):** గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన జగదేవ్‌పూర్ గ్రామ శివారులో వెలుగు చూసింది. ఎస్ఐ కృష్ణమూర్తి కథనం ప్రకారం.. జగదేవ్‌పూర్ నుండి గొల్లపల్లి వెళ్లే రోడ్డు పక్కన కాలువ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టు మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వయస్సు 25 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎత్తు 5.6 అడుగులు, చామనచాయ కలిగి ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు.

## పోలీసు ఠాణా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి

**చౌటకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో పోలీసు ఠాణా నిర్మాణానికై బుధవారం సంగారెడ్డి డిఎస్పి రవీందర్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ చౌటకూరులో పోలీసు ఠాణాను ఏర్పాటు చేయనున్నట్లు, అందుకు భవన నిర్మాణానికి గాను స్థలాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. డిఎస్పి వెంట జోగిపేట సిఐ నాగరాజు, చౌటకూరు సర్పంచ్ వీరమణి మొగులయ్య తదితరులు ఉన్నారు.

## టీచరు డుమ్మా.. తెరుచోని కేంద్రం



తెరుచుకోని వల్లూర్ అంగన్‌వాడీ కేంద్రం దృశ్యం

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండలంలోని వల్లూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం తలుపులు బుధవారం తెరుచుకోలేదు. అంగన్‌వాడి టీచర్ విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. బుధవారం టీచర్ కేంద్రానికి రాకపోవడంతో కేంద్రం తలుపులు తెరుచుకోలేదు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలు సక్రమంగా పని చేయడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నా పట్టించుకోకపోవడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## కేతకి సంగమేశ్వరుడిని దర్శించుకున్న నరోత్తం

**ఝరాసంగం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని టిపిసిసి నేత వై నరోత్తం బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నరోత్తం ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో జంగమ స్వాములు బసయ్య స్వామి, మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వమించారు. అర్చకులు నరోత్తంకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు నరోత్తంను పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుప్పానగర్ మాజీ సర్పంచ్ కె రవిస్వామి, సుధాకర్‌రెడ్డి, దత్తు, హరికిషన్ జ్యోషి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన 15 మందికి 5లక్షల 4వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల లబ్దిదారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## కుంభమేళ పనులను పరిశీలించిన అధికారులు



కుంభమేళ ప్రాంతంతో పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులో ఈ నెల 24వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న మంజీరా కుంభమేళ కార్యక్రమాలను పురష్కరించుకుని కొనసాగుతున్న పనులను బుధవారం అధికారులు పరిశీలించారు. పంచవటి క్షేత్రం, మంజీర నది తీరంలో కొనసాగుతున్న డంపింగ్ యార్డు, స్నాన ఘట్టాలు, దారి నిర్మాణం తదితర పనులను పరిశీలించారు. కుంభమేళాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్‌లు పేర్కొన్నారు. అధికారుల వెంట పంచాయితీ కార్యదర్శులు నాగభూషణం, రవీందర్, చరణ్, వాణి, కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మాణిక్‌రావు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

**జహీరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొన్నారు. పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లే ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయా శాఖ అధికారులు, ముస్లిం నాయకులు, పెద్దలు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు అతిథులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కమీషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, తహసీల్దార్ జె స్వామి, మాజీ మున్సిపల్ చైరన్మన్లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళీక్రిష్ణగౌడ్, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఎంజి రాములు యాదవ్, నాయకులు షేఖ్ ఫరీద్, గుండప్ప, విజయ్‌కుమార్, వైద్యనాథ్, నామా రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిని ఇచ్చే చెట్ల తొలగింపులో 'ఎక్సైజ్' మధ్యదళారి పాత్ర

**హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్19, ప్రభాతవార్త**

జీవనోపాధి నిమిత్తం ఏళ్ళ తరబడిగా భూమిలో పాతుకుపోయిన తాటి చెట్లను తమ వ్యాపారాభివృద్ధికి అడ్డువస్తున్నాయనే నెపంతో చెట్లను అడ్డు తొలగించుకునే విషయంలో సదరు వ్యాపారికి కల్లుగీత కార్మికుల మధ్య ఒప్పందం కుదిర్చేందుకు మధ్యదళారీ పాత్రను హుస్నాబాద్ అబ్కారీశాఖ అధికారులు పోషిస్తున్నట్లు కల్లుగీతకార్మిక సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. వివరాలు ఇలా ఉనా న్నయి.హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని బాలాజి జిన్నింగు మిల్లులోని రహదారి ఖాళీ స్థలంలో ఎనిమిది తాటి చెట్లు ఉన్నాయి.ఈ ఖాళీ స్థలంలోని చెట్లు తమ లారీల రవాణాకు అడ్డంకిగా మారుతున్నాయని భావించిన మిల్లు యాజమాన్యం లోపాయికారీ ఒప్పందతో కల్లుగీత కార్మిక సంఘంలోని కొందరు పెద్ద మనుషులతో రహస్య ఒప్పంద ం కుదుర్చుకుని ఆ మిల్లు స్థలంలో చెట్లును తొలగించి నిర్మూలించేందుకు ఎత్తుగడను అమలు చేసేందుకు హుస్నాబాద్ ఎక్సైజ్‌శాఖ అధికారులతో మిలాఖత్ అయి మిల్లు యజమాని ఎక్సైజ్ అధికారులు కలిసి కల్లుగీత కార్మికుల పొట్టను కొట్టేలా ఉపాధిని దెబ్బతీసేం దుకు యత్నాలను సాగిస్తున్నట్లు సమాచారం.ఇందుకోసం కొన్ని తాటిచెట్ల ను తొలగించేందుకు అధికారులు మద్యవర్థిత్వం వహస్తూ మాయ చేస్తున్న ట్లు తెలిసింది.ఈ విషయంలో గౌడ కులస్థులకు ఉపాధి మార్గమైన తాటిచె ట్లను తొలగించి జీవనోపాధిని ధ్వంసం చేసేందుకు చేస్తున్న వైనంపై కల్లుగీత కార్మికులు భగ్గుమంటున్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ



రంజాన్ కానులను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి మజీదులో బుధవారం ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు పంపిణి కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితో కెలిసి పేద ముస్లింలకు కానుకలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డిలు మాట్లాడుతు ప్రతి ఒక్కరు పండగలను ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకునేలా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తగు ఏర్పాటు చేశారని, అందులో భాగంగా రంజాన్ పండగను పురష్కరించుకుని ముస్లింలకు కానుకలు పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, నాయకులు సోమిరెడ్డి, ఎల్లయ్య, పరమేష్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### చౌటకూరులో..

**చౌటకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు రెవిన్యూ కార్యాలయంలో బుధవారం ముస్లింలకు రంజాన్ తోఫాలను తహసీల్దార్ కిష్టయ్య బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు శకంపల్లి శివకుమార్‌తో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని పండగలను ప్రజలు ఘనంగా జరుపుకునేందుకు కానుకలను పంపిణి చేయడం అభినందనీయమన్నారు. శ్రీహరి, దర్శన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



ముస్లింలకు రంజాన్ కానుకలు అందచేస్తున్న తహసీల్దార్ కష్టయ్య దృశ్యం

### ఎనికెపల్లిలో..

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** పేద ముస్లింలు పవిత్ర రంజాన్ పండగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో బుధవారం మండలంలోని ఎనికెపల్లి గ్రామంలో రంజాన్ తోఫాలను గ్రామ సర్పంచ్ మల్లేశం పంపిణి చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్ తోఫాలను పదే ముస్లింలకు పంపిణి చేసి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

### సదాశివపేటలో..

**సదాశివపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రంజాన్ పండ గను పురష్కరించుకుని బుధవారం బిసి సంఘం నా య కులు, జ్యోతిబా పూలే సంఘం నాయకులు పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణి చేశారు. జ్యోతిబా పూలే సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్ర మానికి మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ హాజరై చీరలను పంపిణి చేస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ లో తొలి మారు కులమతాలకు అతీతంగా అందరి పండగ లకు ప్రభుత్వం కానుకాలు అందచేస్తోందని గుర్తు చేశారు. పేద మహిలలకు చీరల పంపిణికి ముందుకు వచ్చిన జ్యోతిబాపేలే సంఘం బాధ్యులను అభినందించారు. కార్యక్ర మంలో జ్యోతిబాపూలే పట్టణ అధ్యక్షులు జావిద్, బిసి సంఘం అధ్యక్షులు ఎం అంతయ్య, ప్రధాన కార్య దర్శి చిలుకపల్లి ప్రకాష్, వెంకటేశం, శ్రీను, చింత ఆదర్శ్, రాము, దాస తుకారాం తదితరులు పాల్గొన్నారు.



ముస్లింలకు చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్



పేదల ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాలు అందచేస్తున్న దృశ్యం





సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి దృశ్యం

## మోసపూరిత వాగ్ధానాలతో కేసిఆర్ పాలన

**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి**

**జహీరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మోసపూరిత వాగ్ధానాలతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలన సాగిస్తున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి యం జైపాల్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో టిపిసిసి నేత వై నరోత్తం జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జైపాల్‌రెడ్డి నరోత్తంకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నోటిని తీపి చేశారు. ఈ సంరద్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ దలితుడిని సిఎం చేస్తామని, దళితులకు 3 ఎకరాల భూమిని కేటాయిస్తామని చెప్పి దళితులకు మోసం చేయలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పడం తధ్యమన్నారు. కార్యక్రమంలో టిపిసిసి నేత వైనరోత్తం, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు దేవిదాస్, జి రాందాస్, నాగిశెట్టి, మైనోద్దిన్, సయ్యద్ మసూద్ హుసేన్, ఎంపి యూసుఫ్, ముల్లానీ, శ్రీకాంత్, స్వామిదాస్, మోహన్‌రెడ్డి, కవేలి క్రిష్ణ, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీతో యాదవుల అభ్యున్నతి

**-గొర్రెల పెంపకందారు సంఘం అధ్యక్షులు శ్రీహరి**



వన దర్గామాతను దర్శించుకుంటున్న ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారు సహకారం సంఘం అధ్యక్షులు శ్రీహరి యాదవ్

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** గొర్రెల పంపిణి కార్యక్రమంలో రాష్ట్రంలోని గొల్ల కుర్మయాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారు సహకారం సంఘం అధ్యక్షులు శ్రీహరి యాదవ్ అన్నారు. బుధవారం ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారిని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల యాదవ సంఘం అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, పెరుగు ఐలేష్ యాదవ్, మామిండ్ల ఐలయ్య యాదవ్‌లతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పోచమోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించాలని అమ్మవారిని వేడుకున్నట్లు, మొక్కులు తీరితే కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని అమ్మవారిని వేడుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఆదిలింగం యాదవ్, మహేష్ యాదవ్, ఐతంరాజు యాదవ్, రాజబోయిన పర్శరాములు యాదవ్, అంజయ్య యాదవ్, పి వెంకటేష్ యాదవ్, గడ్డి నర్సింహ యాదవ్, కృష్ణయాదవ్, పుల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఓఏల సమ్మె

**ఝరాసంగం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో ఐకెపి విఓఏల సమ్మె బుధవారంతో మూడవ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఓఏలు సమ్మె చేస్తున్న విషయం విధితమే. తమ న్యాయమైన 9 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విఓఏలు డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, 10లక్షల రూపాయల భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులు జారీ చేయాలని, ఆన్‌లైన్ పనులు చేయంచకూడదని, గ్రామ సంఘాలతో గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు అందించాలని వారు డిమాండ్ చేశారు.



ఝరాసంగంలో విఓఏల సమ్మె కొనసాగుతున్న దృశ్యం



మన ఊరు మన బడి పనులను పరిశీలిస్తున్న డిఈఓ రాధాకిషన్

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన డిఈఓ

**పాపన్నపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. బుధవారం మండలంలోని మల్లంపేట, కొంపల్లి, చీకోడ్, పాత లింగాయిపల్లి, పాపన్నపేట, మిన్‌పూర్, కుర్తివాడ, యూసూఫ్‌పేట, కొత్తపల్లి పాఠశాలలను సందర్శించి ఆయా పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాధా కిషన్ మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం కొత్త భవనాల్లో విద్యార్థులు విద్యను అందుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు చివరి రోజు ప్రొగ్రెస్‌కార్డులను అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, నోడల్ అధికారి అంజాగౌడ్, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, సుశీలా రాథోడ్, ప్రతాప్‌రెడ్డి, కిషన్, షేహీన్ షా, మెగ్యా, రాంరెడ్డి, వెంకట సుబ్బమ్మ, సంధ్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్‌యూ నాయకుడిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



పిడియస్‌యూ విద్యార్థి నాయకుడిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమానుల దృశ్యం

**జహీరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రైవేటు విద్యా సంస్థలను అప్రతిష్టపాలు చేస్తున్న పిడియస్‌యు విద్యార్థి సంఘం నాయకుడు సురేష్‌పై ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు బుధవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిఎస్పి, ఎంఈఓలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిఆర్‌ఎస్‌ఎంఏ సంస్థ నాయకులు మాట్లాడుతూ పిడియస్‌యు నాయకుడు సురేష్ నిజనిజాలు తెలుసుకోకుండా పలు పాఠశాలల యాజమాన్యాలపై వేదింపులకు గురిచేస్తూ బ్లాక్ మేయిలింగ్‌కు పాల్పడుతున్నా డని మండిపడ్డారు. తమ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉన్నా సదరు నాయకుడు జిల్లా అధికారులకు, పత్రికా విలేఖరులకు తప్పుడు సమాచారం అందించి తమను వేదిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని లైసియమ్, బ్రిలియంట్, విద్యాభారతి, శాంతనికేతన్ పాఠశాలలపై ఉద్దేశపూర్వంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల యాజమాన్య బాధ్యులు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

**ఝరాసంగం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులైన కాంగ్రెస్ నేతలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరేందుకు ఉత్సుకత చూపుతున్నారని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని జునేగావ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డి, గోపాల్‌రెడ్డిలు తమ అనుచరులతో బిఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్‌కృష్ణ, గ్రామ కమిటి బిఆర్‌ఎస్ అధ్యక్షులు వీరన్న పాటిల్, నాయకులు మిథున్‌రాజ్, ఈద్గి నగేష్, మ్యాకల అంజన్న, బేగరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పి బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



ప్రభుత్వ పాఠశాలలపై కరపత్రాలతో ప్రచారం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎండీ ఖంరోద్దిన్

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యాలు ఎండీ ఖంరోద్దిన్**

**మునిపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ప్రాథమిక పాఠశాల ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యాలు ఎండి ఖంరోద్దిన్ తల్లిదండ్రులను కోరారు. ఈ రోజు పాఠశాల ఉపా ధ్యాయ బృందంతో కలిసి అంగన్‌వాడీ పాఠశాలలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కొనసాగుతుందన్నదని, తొలిమెట్టు కార్యక్రమంతో పాటు విద్యార్థులకు టీవీ ద్వారా డిజిటల్ తరగతులు ఉచిత పాఠపుస్తులు, 2జతల డ్రెస్సులు ప్రతి నెల తల్లిందండ్రుల స మావేశం సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వివిధ ప్రవేశ పరీలకు ఉచిత శిక్షణ మొదలగు మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ రోజు నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలను గురించి వివరించి అందరిని చైతన్యం పరుస్తున్నామని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌కు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వినయ్‌కుమార్, ప్రీతి, అంగన్‌వాడీ టీచర్ నాగలత పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహానికి పోలీసుల అంత్యక్రియలు

**మనూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** గుర్తు తెలియని మహిళ మృతదేహానికి బుధవారం పోలీసులు అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్ఐ లక్ష్మణ్ కథనం ప్రకారం... మండల పరిధిలోని రాయిపల్లి వంతెన వద్ద మంజీరా నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్న విషయం పాఠకులకు విధితమే. గుర్తు తెలియని మహిళ సంబంధీకులు ఎవరూ రాకపోవడంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించామన్నారు. గుర్తు తెలియని మహిళ ధరించిన బట్టలను భద్రపర్చినట్లు వివరించారు. గుర్తు తెలియని మహిళను గుర్తించితే మనూర్ పోలీసు ఠాణాను, లేదా 9989456725కు సమాచారం అందించాలని ఎస్ఐ లక్ష్మణ్ సూచించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మునిపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** గర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బుదేర గ్రామ శివారులో బుధవారం లభ్యమైంది. స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. సం గారెడ్డి జిల్లా గుంతల మండలం బుదేర గ్రామ శివారులో గల బెనిత్ ఇండస్ట్రీస్ మైనింగ్‌కు వెళ్లే రోడ్డు సమీపంలో మృతదేహం కనిపిం చింది. మృతుడు బ్లాక్ కలర్‌నైట్‌ప్యాంట్, తెలుపు రంగు గీతల చినిగిన అంగి, మేడలో చేయికి నలుపు రంగు పూసల దారం ఉంది. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712656749, 8977649139లలో ఫోన్ చేయాలని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** న్యాల్‌కల్ మండలం ముంగి గ్రామ ఎక్స్ రోడ్డు ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం బిఆర్‌ఎస్ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మాల్కాపూర్ శివకు మార్, వైఎస్ ఎంపిపి ఎండీ గౌసుద్దీన్, మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షుడు రవీందర్, ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ హనీఫ్ , మాజీ పార్టీ ప్రెసిండెంట్ నరసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు